విద్యార్థి ప్రతిభను పరిశీలిస్తున్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో

రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో
- వావిలాలలో అదనపు కలెక్టర్ పర్యటన

నెల్లికుదురు, ఫిబ్రవరి 9 : గ్రామపంచాయతీ రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం చేయొద్దని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో సూచించారు. శుక్రవారం మండలంలోని వావిలాల గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమికోన్నత పాఠశాలలోని మరుగుదొడ్లు, మధ్యాహ్న భోజనం, నర్సరీ, వైకుంఠధామం నిర్వహణ తీరును పరిశీలించారు. తొలుత జీపీ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. పన్నుల వసూలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వందశాతం పన్నులు వసూలు చేసి, వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని, జాప్యం చేయొద్దన్నారు. గ్రామంలో పారిశుధ్య పనితీరును మెరుగుపర్చాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని ఒక టో తరగతి విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. నాణ్యతతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ, పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై హెచ్ఎంలు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వైకుంఠధామాన్ని వినియోగించుకోనేలా చర్యలు తీసుకోవాలని, డంపింగ్‌యార్డును సందర్శించి చెత్త విభజనను పరిశీలించారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో శేషాద్రి, పంచాయతీ సెక్రటరీ నాగజ్యోతి, ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్ హెచ్ఎం రాందాస్, పాఠశాల హెచ్ఎం కరుణాకర్ పాల్గొన్నారు.

శాతవాహన, ఇంటర్‌సిటీ హాల్టింగ్ కల్పించాలి

వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ రవిచంద్ర

గార్ల, ఫిబ్రవరి 9: గార్ల రైల్వే స్టేషన్‌లో శాతవాహన, ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు శుక్రవారం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వినతి పత్రం అందజేశారు. గార్ల రైల్వే స్టేషన్‌లో డిస్‌ప్లే బోర్డు ఏర్పాటు చేయాలని, అదనంగా రెండు ప్లాట్‌ఫారాలను విస్తరించాలని కోరారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, పట్టాభిరెడ్డి, గుర్రం రాము ఉన్నారు.

ఉచిత విద్యుత్ కోసం సర్వే షురూ

గూడూరు, ఫిబ్రవరి 9 : ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా అర్హులకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు సర్వేను శుక్రవారం మండల కేంద్రంలో విద్యుత్ అధికారులు ప్రారంభించారు. తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికీ తిరిగి మీటర్లు, రీడింగ్ బిల్లులను పరిశీలించారు. ఆధార్, రేషన్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తు రశీదును పరిశీలించి, వివరాలను మొబైల్ యాప్‌లో నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రణీత్, సబ్ ఇంజినీర్ ప్రవీణ్, లైన్ ఇన్‌స్పెక్టర్ రాఘవులు, సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగదారులతో మాట్లాడుతున్న ట్రాన్స్‌కో నోడల్ అధికారిణి అన్నపూర్ణ

అద్దె ఇంటి వారికి సైతం ఉచిత విద్యుత్

మరిపెడ: అద్దె ఇంట్లో ఉన్న విద్యుత్ వినియోగదారులకు సైతం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తామని ట్రాన్స్‌కో నోడల్ అధికారి అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలో తొర్రూరు డీఈ మధుసూదన్, మరిపెడ ఏడీ లోక్‌నాథ్‌రెడ్డితో కలిసి ఆమె లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారులు తగు ధ్రువీకరణ పత్రాలు విద్యుత్ సిబ్బందికి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు పావని, భాగ్యలక్ష్మి, జేఎల్ఎం నాగమల్లు పాల్గొన్నారు.

బోధనలో సాంకేతికతను జోడించాలి

డీఈవో రామారావు

తొర్రూరు: డిజిటల్ స్క్రీన్లను ప్రారంభిస్తున్న డీఈవో రామారావు

తొర్రూరు, ఫిబ్రవరి 9 : మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యాబోధనలో సాంకేతికతను జోడించాలని, డిజిటల్ పద్ధతుల ద్వారా విద్యార్థులకు సులభమైన రీతిలో విషయ పరిజ్ఞానాన్ని అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు సూచించారు. కాటన్ కనెక్ట్ వారి మైరాల్డ్ సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని అమ్మాపురం ప్రాథమిక పాఠశాలకు డిజిటల్ తరగతుల బోధన కోసం సుమారు రూ.6 లక్షల విలువైన ఎల్ఈడీ స్క్రీన్లను జిల్లా విద్యాశాఖ అధికారి శుక్రవారం అందజేశారు. పాఠశాల హెచ్ఎం మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఈవో మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులున్న అమ్మాపురం పాఠశాలను ఎంపిక చేసుకుని డిజిటల్ తరగతుల బోధనను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన కాటన్ కనెక్ట్ సంస్థ వారికి, మైరాల్డ్ సంస్థ ప్రతినిధులందరికీ పాఠశాల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో డిజిటల్ తరగతుల ద్వారా విద్యాబోధన చేయిస్తున్నదని, మొట్టమొదటగా అమ్మాపురం ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతుల బోధనను ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో కాటన్ కనెక్ట్ సంస్థ తెలంగాణ ఇన్‌చార్జి చింతయ్య, మైరాల్డ్ సంస్థ మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ కే శ్రీనివాసరావు, తొర్రూరు మండల నోడల్ ఆఫీసర్ మహంకాళి బుచ్చయ్య, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనుబాబు, అమ్మాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ స్పెషల్ ఆఫీసర్ తుమ్మ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు ముద్దం విక్రమ్‌రెడ్డి, విద్యా అభివృద్ధి కమిటీ చైర్మన్ దేవుడి వెంకట్‌రెడ్డి, మైరాల్డ్ సంస్థ బ్లాక్ కో ఆర్డినేటర్ దాసు, ఎగ్జిక్యూటివ్ బందు దర్గయ్య, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థిపై శ్రద్ధ చూపాలి

పెద్దవంగర: విద్యార్థులు పరీక్షల్లో మంచి మార్కులు సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఈవో సూచించారు. శుక్రవారం మండలంలోని చిట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డీఈవో విద్యార్థుల సమ్మెటివ్ అసెస్‌మెంట్-1, స్పెషల్ టెస్టులను విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర, తొర్రూరు నోడల్ హెచ్ఎం శ్రీనివాస్, బుచ్చయ్య, హెచ్ఎం విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు రమేశ్, కోటేశ్వర్, సురేందర్, శివకుమార్, ప్రభాకర్, ఆంజనేయులు, యుగేంధర్, గీత, అరుణ, కరుణ, సీఆర్‌పీలు సంతోష్, రంగయ్య పాల్గొన్నారు.

పీవీకి భారత రత్న ప్రకటించడం హర్షణీయం

కురవి, ఫిబ్రవరి 9 : భారత దేశ మాజీ ప్రధానమంత్రి, తెలంగాణ ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావుకు కేంద్రప్రభుత్వం భారత రత్న అత్యున్నత పురస్కారం ప్రకటించడం హర్షణీయమని కురవి ఎంపీపీ గుగులోత్ పద్మావతీరవినాయక్ అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ.. ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం పీవీ శత జయంతి కార్యక్రమాలను ఎంతో ఘనంగా నిర్వహించి, భారతరత్న ఇవ్వాలని విజ్ఞప్తి చేసిందని గుర్తు చేశారు. పీవీకి పురస్కారం దక్కడం తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవమన్నారు. పీవీ కూతురు వాణీదేవికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి కేసీఆర్ ప్రభుత్వం ఆయనను గౌరవించిందన్నారు.

16న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

తొర్రూరు: సమ్మె నోటీసు అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

తొర్రూరు, జనవరి 9 : ఈ నెల 16న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు బొల్లం అశోక్, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) తొర్రూరు ప్రాజెక్ట్ అధ్యక్షురాలు స్వరూప పిలుపునిచ్చారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో యూడీసీ రుక్సానాబేగానికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మికులు, ఉద్యోగులు, అసంఘటిత కార్మికులపై అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా అఖిల భారత స్థాయిలో ఈ నెల 16న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె, గ్రామీణ బంద్‌ను పాటించాలని జాతీయ సంఘాలు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రధానంగా ఐసీడీఎస్ బడ్జెట్ పెంచాలని, కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, ప్రతి అంగన్‌వాడీ ఉద్యోగిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి శైలజ, సీఐటీయూ మండల కన్వీనర్ జమ్ముల శ్రీను, శ్రీలక్ష్మి, మంజుల, పద్మారాణి పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

నర్సింహులపేట, ఫిబ్రవరి 9 : కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 16న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు రాజన్న కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ కార్మికులను కలిసి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కేంద్రం అనుసరిస్తున్న ఆర్థిక, మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవన ఆదాయం పడిపోయి పేదల సంఖ్య పెరుగుతున్నదన్నారు. అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు యాకయ్య, పూలమ్మ, పద్మ, మల్లికాంబ, వెంకటమ్మ పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్, ఫిబ్రవరి 9 : పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా పక్కా ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆయన అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పోతో కలిసి విద్య, సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 204 పాఠశాలల నుంచి 4,224 మంది బాలురు, 3,967 మంది బాలికలు మొత్తం 8,191 మంది పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు. గతంలో సాధించిన ఫలితాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుత సంవత్సరంలో మెరుగైన ఫలితాలు సాధించేలా పక్కా ప్రణాళికతో ముందుకుసాగాలన్నారు. విద్యార్థుల మానసిక పరిపక్వతను దృష్టిలో పెట్టుకుని పరీక్షలపై భయాందోళనలను తొలగించేందుకు వైద్యులు, సైకాలజిస్టులు సహకరించాలన్నారు. అవసరమైన చోట సబ్జెక్టు టీచర్లను ఏర్పాటు చేయాలని, బోధనలో ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దని సూచించారు. పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు అల్పాహారం అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీసీఈవో రమాదేవి, డీఆర్డీవో సన్యాసయ్య, విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా ప్రత్యేక అధికారులు, మండల స్పెషల్ అధికారులు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

సిగ్నల్ కోసం చెట్లు.. పుట్టల వెంట..

- మహాలక్ష్మి సర్వే బృందాలకు తప్పని తిప్పలు
- ఏజెన్సీ గ్రామాల్లో సిగ్నల్ సమస్య

బయ్యారం, ఫిబ్రవరి 9: బయ్యారం ఏజెన్సీ గ్రామాల్లో ఫోన్ సిగ్నల్ లేకపోవడంతో మహాలక్ష్మీ పథకం సర్వే బృందాలు ఇబ్బంది పడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలనలో ఆరు గ్యారెంటీలు అమలు చేసేందుకు లబ్ధిదారుల ఎంపిక కోసం గతంలోనే దరఖాస్తులు స్వీకరించింది. ఇందులో భాగంగా రాయితీతో రూ. 500లకు గ్యాస్ సిలిండర్ అందించేందుకు సన్నాహాలు ప్రారంభించింది. ఈ క్రమంలో కొందరు దరఖాస్తుదారులు గ్యాస్ కన్స్యూమర్ నంబర్, కంపెనీ పేరు వంటి వివరాలు నమోదు చేయలేదు. వీటిని గుర్తించిన అధికారులు ఈ నెల 8 నుంచి 10 వరకు గ్రామాల్లో ప్రత్యేక బృందాలతో సర్వే చేయిస్తున్నారు. అయితే, బయ్యారం ఏజెన్సీలోని అనేక గ్రామాల్లో ఫోన్ సిగ్నల్ లేకపోవడం సర్వేకు ఆటంకంగా మారింది. దీంతో సిబ్బంది ఊరు శివారుల్లోని చెట్లు, గట్లు, పుట్టలు, అటవీ ప్రాంతంలోకి వెళ్లి సిగ్నల్ ఉన్న చోటును గుర్తించి వివరాలు నమోదు చేస్తున్నారు. ప్రభుత్వం ఆగమేఘాలపై నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో సర్వే బృందాలు సిగ్నల్ లేక అష్టకష్టాలు పడుతున్నాయి.

కొయ్యగూడెం జీపీ సుద్దరేవులో సిగ్నల్ ఉన్న చోట వివరాలు నమోదు చేస్తున్న సర్వే బృందం

మహిళలకు కుట్టు శిక్షణ

తొర్రూరు, ఫిబ్రవరి 9: మహిళలకు టైలరింగ్‌లో శిక్షణ ఇచ్చినట్లు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ మాలతి తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం మల్యాల ఆధ్వర్యంలో మండలంలోని నాంచారిమడూర్ రైతు వేదికలో నాలుగు రోజుల పాటు మహిళలకు కుట్టు, అల్లికలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళికలో భాగంగా 30 మంది మహిళలకు శిక్షణ ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కిశోర్‌కుమార్, ట్యూటర్ సృజన, నాంచారిమడూర్ ఏవో జమున, డీఆర్‌డీఏ ఎపీడీ సంజీవ్ పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని ఉద్యోగుల నిరసన

గూడూరు, ఫిబ్రవరి 9: మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న తమ వేతనాలను చెల్లించాలని వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు శుక్రవారం దవాఖాన ఎదుట నిరసన తెలిపారు. సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్నకు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు మాట్లాడుతూ.. తమకు మూడు నెలలుగా వేతనాలు రావడం లేదని, వెంటనే విడుదల చేయాలని కోరారు. తమకు ఏ ఏజెన్సీ కూడా సకాలంలో జీతాలు చెల్లించకపోగా, పన్నులు, కమిషన్ల రూపంలో 26శాతం వరకు తమ జీతాల నుంచి తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్ణాకర్‌రెడ్డి, సాంబయ్య, శైలజ, సునీత, సరోజ, లింగమూర్తి, వీరన్న, చందూ, రంగమ్మ, రాజశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు దాట్ల విద్యార్థినులు

దంతాలపల్లి, ఫిబ్రవరి 9 : మండల పరిధి దాట్ల గ్రామంలోని జడ్పీఎస్ఎస్‌కు చెందిన విద్యార్థినులు బయ్య ఉదయశ్రీ, జటంగి త్రిష ఇటీవల ఎన్టీఆర్ స్టేడియంలో జిల్లా స్థాయిలో జరిగిన అండర్-12 అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని, ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో హెచ్ఎం కృష్ణయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

శతాధిక వృద్ధురాలి మృతి

మల్లమ్మ(ఫైల్)

గూడూరు, ఫిబ్రవరి 9 : గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గూడూరులో శతాధిక వృద్ధురాలు ఆది మల్లమ్మ (102) శుక్రవారం మృతి చెందింది. మల్లమ్మ 1921లో జన్మించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆధార్ కార్డులో కూడా పుట్టిన రోజు 1921 అని ఉంది. మల్లమ్మకు వీరసోములు, సత్యనారాయణ అనే ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. మనవళ్లు, మనవరాళ్లు, మునిమనవళ్లు, మనవరాళ్లు కలిసి వందకు పైనే ఉన్నారు. రెండు సంవత్సరాల క్రితం ఆమె వందవ జన్మదినాన్ని కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. మల్లమ్మ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి మొన్నటి అసెంబ్లీ ఎన్నికల వరకు కూడా ఓటు హక్కును వినియోగించుకున్నదని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఫొటోగ్రాఫర్ కుటుంబానికి ఆర్థికసాయం

గూడూరు, ఫిబ్రవరి 9 : మండల కేంద్రానికి చెందిన ఫొటోగ్రాఫర్ మట్టెవాడ నవీన్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా, శుక్రవారం ఫొటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆసరగా నిలిచారు. రూ.లక్షా 60వేలు సేకరించి నవీన్ తండ్రి శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే హుస్సేన్, కార్యవర్గ సభ్యుడు అయినవోలు బాలచందర్, జిల్లా అధ్యక్షుడు నీలం రమేశ్, ప్రధాన కార్యదర్శి బొమ్మోజ్ వెంకన్న, మండల అధ్యక్షుడు చెన్నబోయిన లక్ష్మణ్, గౌరవ అధ్యక్షుడు బీ శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి వెంకట్, ఉపాధ్యక్షుడు సురేశ్, కోశాధికారి ప్రభాకర్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

కేసముద్రం, ఫిబ్రవరి 9 : మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో మృతుల కుటుంబాలకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ ఆధ్వర్యంలో బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర వస్తువులను శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కడారి కొమురయ్య, బిర్రు వెంకటనర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులను సమ్మయ్యగౌడ్ పరామర్శించి కుటుంబానికి 50 కేజీల చొప్పున బియ్యం, నిత్యావసర వస్తువులను అందజేశారు. ఎంపీటీసీ రావు, బీరం గోపాల్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, కొత్తపల్లి చంద్రయ్య, గుజ్జునూరి శివయ్య, ఎడ్ల వెంకన్న, నర్సింగోజు రాజు, గాదెగోని నరేశ్, యర్నం శ్రీరాములు, నాగెల్లి కొమరమల్లు, బొల్లు సంతోష్, సారయ్య, నాగరాజు, మధు ఉన్నారు.

రామాలయం పరిశీలన

బయ్యారం, జనవరి 9 : మండలంలోని గంధంపల్లి రామాలయాన్ని ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ కవిత గురువారం సందర్శించారు. పురాతన రామాలయాన్ని ఎండోమెంట్ ఆలయంగా గుర్తించాలని ఇటీవల గ్రామానికి చెందిన కొందరు ఆమెకు వినతి పత్రం అందజేశారు. దీంతో ఆమె శుక్రవారం ఆలయాన్ని పరిశీలించారు. త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. గ్రామస్తులు, సుధాకర్, సుబ్బారావు, ప్రవీణ్‌నాయక్, జగన్మోహన్, పుల్లయ్య, వెంకటేశ్వర్లు, రాంబాబు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

గంగారం, ఫిబ్రవరి 9 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి బాలరాజు ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మండలంలోని గిరిజన బాలికల పాఠశాలను ఎంపీడీవో, ఎంపీవోతో కలిసి ఆయన తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు, వంట గదులు, డైనింగ్ హాల్‌ను పరిశీలించి, శుభ్రంగా ఉంచాలని సూచించారు. 10వ తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఎంపీడీవో అపర్ణ, ఎంపీవో సత్యనారాయణ, హెచ్ఎం యాకలక్ష్మి, ఉపాధ్యాయులు కవిత, డిప్యూటీ వార్డెన్ శాంత, పీడీ నాగేశ్వరావు, రంజిత్ పాల్గొన్నారు.

సత్తిరెడ్డికి ఘన నివాళి

డోర్నకల్, ఫిబ్రవరి 9: మండలంలోని పెరుమాండ్ల సంకీసకు చెందిన కామ్రేడ్ తుమ్మ సత్తిరెడ్డి వర్ధంతి సభ శుక్రవారం గ్రామంలో నిర్వహించారు. ఆయన స్తూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సత్తిరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు శెట్టి వెంకన్న, ఉప్పెనపల్లి శ్రీనివాస్, బొబ్బ వెంకటరెడ్డి, బొబ్బ లక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం

- మండల కేంద్రాల్లో జెండాను ఆవిష్కరించిన అధ్యక్ష, కార్యదర్శులు
- విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మానం

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : విద్యార్థుల ప్రగతి కోసం ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా భద్రీనారాయణ అన్నారు.శుక్రవారం పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని మహబూబాబాద్, కురవి, డోర్నకల్, కేసముద్రం, గూడూరు, తొర్రూరు, నెల్లికుదురు, నర్సింహులపేట, పెద్దవంగర, మరిపెడ మండలాల్లో పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. పీఆర్టీయూ ఆవిర్భవించి 53 ఏండ్లు పూర్తయిందని, ఇన్నేళ్ల కాలంలో అనేక ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. తొర్రూరులో సంఘం అభివృద్ధికి కృషి చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి, కొల్లవజ్జల రాధాకృష్ణమూర్తిని సన్మానించారు. మండలాల్లోని ఆయా కార్యక్రమాల్లో యూనియన్ బాధ్యులు, పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: పీఆర్టీయూ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు బద్రినారాయణ

మానుకోటలో సీఐల బదిలీలు

మహబూబాబాద్, ఫిబ్రవరి 9: జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడుగురు సీఐలు బదిలీ అయ్యారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ సీఐగా పనిచేస్తున్న బాలాజీ వరప్రసాద్‌ను మహబూబాబాద్ టౌన్‌కు బదిలీ చేశారు. మహబూబాబాద్ సీసీఎస్ సీఐగా పనిచేస్తున్న చంద్రమౌళిని గూడూరుకు, గూడూరులో పనిచేస్తున్న ఫణిదర్‌ను తొర్రూరుకు, తొర్రూరులో పనిచేస్తున్న యంబటి సత్యనారాయణను జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పెషల్‌బ్రాంచ్ సీఐగా బదిలీ చేశారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో స్పెషల్ బ్రాంచ్-1 సీఐగా పనిచేస్తున్న ఎల్ మంగీలాల్‌ను మహబూబాబాద్ రూరల్ సీఐగా, ఇక్కడ పనిచేస్తున్న బానోత్ రమేశ్‌ను జిల్లా పోలీస్ కార్యాలయంలో పనిచేస్తున్న సీహెచ్ శ్రీనివాస్ స్థానంలో డీసీఆర్బీ సీఐగా నియమించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో డీసీఆర్బీ సీఐగా పనిచేస్తున్న సీహెచ్ శ్రీనివాస్‌ను మల్టీజోన్ డీఐజీ కార్యాలయానికి అటాచ్డ్ చేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో వేకెన్సీ రిజర్వుడ్‌గా పనిచేస్తున్న పెండ్యాల దేవేందర్ మరిపెడ సీఐగా, ఇక్కడ పనిచేస్తున్న ఎల్ రాజును మల్టీజోన్ డీఐజీ కార్యాలయానికి అటాచ్డ్ చేశారు. మొత్తంగా జిల్లాలో పనిచేస్తున్న ఏడుగురు సీఐలు బదిలీ అయ్యారు.

11న సబ్ జూనియర్ కబడ్డీ ఎంపిక పోటీలు

నెల్లికుదురు, ఫిబ్రవరి 9: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 11న సబ్ జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మద్ది వెంకట్‌రెడ్డి, తోట సురేశ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ఈ పోటీల్లో 55 కిలోల బరువు లోపు 16 ఏళ్ల వయసు కలిగిన బాలబాలికలు పాల్గొనవచ్చన్నారు. క్రీడాకారులు ఆధార్‌కార్డుతో పాటు బయోడేటాను వెంట తెచ్చుకోవాలన్నారు. ఎంపికైన క్రీడాకారులను ఈ నెల 16 నుంచి 19వ రకు సూర్యాపేట జిల్లా చింతలపెట్టి మండలం మల్లారెడ్డిగూడెంలో జరిగే 33వ అంతర్ జిల్లా కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలకు పంపిస్తామన్నారు. వివరాలకు 9505013321, 9550507030 ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు. కార్య